VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ జనవరి 24 శుక్రవారం 2025
వెల:రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 189



3లో

**ఒకే రూట్లో చార్జీల్లో వ్యత్యాసం**
**ఉబర్, ఓలా సంస్థలకు నోటీసులు జారీ**

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఇంటికలను దెబ్బతీస్తున్న ప్రభుత్వాలు

**జీఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల మోతతో కుదేలు**
**ధరల ప్రభావంతో అమాంతంగా పెరుగుదల**

2 లో

**హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్**

**ముందుకొచ్చిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ**

**రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ**

**సీఎం రేవంత్, శ్రీధర్‌బాబుల సమక్షంలో ఒప్పందం**

# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

**తెలంగాణలో అమెజాన్ భారీ పెట్టుబడి**
**రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం**
**తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న దిగ్గజసంస్థ**

**హైదరాబాద్:** తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్‌ను అమెరికాకు చెందిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ కుదర్చుకుంది. 300 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహుజాతో సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ

మిగతా 2లో



## కాంగ్రెస్‌లో ముసలం

**పటాన్‌చెరులో రోడ్డున పడ్డ కాంగ్రెస్ నాయకులు**

**చిచ్చురేపిన మహిపాల్ కామెంట్స్**


2 లో

**హైదరాబాద్ ఆధారిత కంపెనీలతో**
## దావోస్‌లో ఒప్పందాలా..?

**ఇదేనా రేవంత్ ఇన్నోవేటివ్ ఆలోచన**

**ట్విటర్ వేదికగా సీఎంపై కేటీఆర్ సెటైర్లు**


2లో

## అమృతత్వాన్ని సంతరించుకున్న జీవనదులు

**మహాద్భుతంగా సాగుతున్న కుంభమేళ**

**రాత్రివేళల్లో కళ్లు మిరుమిట్లు గొలిపేలా కుంభప్రాంత**


**పుణ్యతిథుల్లో హాజరుకానున్న రాష్ట్రపతి, ప్రధాని తదితరులు**


2లో

## ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా?



**అమరావతి:**ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యే ఛాన్స్ ఉంది. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా బాధ్యతలు నిర్వరిస్తుస్తున్నారు. ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ గుప్తాను తదుపరి పోలీస్ బాస్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. తిరుమలరావు ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత ఆయన్ను ఆ పోస్టులో కొనసాగించే అవకాశం ఉంది.కాగా, సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా ఎన్నికల సంఘం నియమించింది. దీంతొ కొన్ని రోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీ విరమణ చేశాక సీనియారిటీ జాబితాలో 1991వ బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉంటారు. హరీష్ గుప్తా రెండో స్థానంలో ఉన్నారు.


2లో

## బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

**రైతు మహాధర్నాకు అనుమతి**




# అర్హుల్లో చివరి వ్యక్తికీ రేషన్‌కార్డు

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, తుమ్మల. చిత్రంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ తిరపమ్మ**

కోదాడ: అర్హులైనవారిలో చివరి వ్యక్తికీ రేషన్‌కార్డు వచ్చేవరకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా కోదాడలోని మార్కెట్ ఆవరణలో గురువారం నిర్వహించిన కోదాడ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 26 నుంచి 4 పథకాలను అమలు చేస్తున్నామని, వీటికోసం గ్రామసభల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తుంటే ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తూ గొడవలు సృష్టిస్తున్నాయని.. సామాజిక మాధ్యమాల్లో ఆ వీడియోలు వైరల్ చేసి ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని మండిపడ్డారు. అర్హులందరికీ ఈ 4 పథకాలు అందుతాయన్నారు. గ్రామసభల్లో వెల్లడించే జాబితాలో పేరు లేనివారు ఆందోళన చెందకుండా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల్లో 72 శాతానికి పైగా ప్రజలకు రేషన్‌కార్డులు అందుతాయని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మాదిరిగా ఏసీ గదుల్లో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేయట్లేదని, ప్రజల సమక్షంలో నిర్ణయిస్తున్నామని అన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యమని పేర్కొన్నారు. కొందరు దీక్ష చేస్తామని హడావుడి చేస్తున్నారని.. రైతులకు రుణమాఫీ చేసినందుకా, బోనస్ చెల్లించినందుకా, రైతుభరోసాను పెంచి ఇస్తున్నందుకా, రూ. 1,000 కోట్లతో రైతులకు పరికరాలు అందజేసే పథకాన్ని పునరుద్ధరించినందుకా.. ఎందుకు దీక్ష చేస్తున్నారో వారు స్పష్టం చేయాలన్నారు. పాలేరుకు సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాలు తీసుకురావడమే తన జీవితాశయమన్నారు. కృష్ణా ఎండినా గోదావరి నీటితో కోదాడతో పాటు ఖమ్మం జిల్లా పచ్చగా కళకళలాడటమే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ రామారావు, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ తిరపమ్మ తదితరులు పాల్గొన్నారు.

**అర్హులైనవారిలో చివరి వ్యక్తికీ రేషన్‌కార్డు వచ్చేవరకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.**

**గ్రామసభలపై అసత్య ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు**

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



## వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదు

**హైదరాబాద్**వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. పెన్షన్లలో కోతలు విధించడమంటే.. వారి నోటికాడి బుక్కను లాగేసుకోవడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీలో కొడుకు ఇంటి పన్ను కట్టలేదని తల్లి వృద్ధాప్య పెన్షన్‌లో కోత విధించిన ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. కొడుకు ఇంటి పన్ను కట్టకుంటే, తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్ ఆపడం అన్యాయం, అమానుషం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, అధికారుల తీరు కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయి. పింఛన్ డబ్బులను కూడా ఇంటి పన్ను కింద జమ చేసుకుంటే, ఆ వృద్ధుల బతుకు బండి నడిచేది ఎట్ల? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.అధికారంలోకి వస్తే ప్రతి నెలా రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు వచ్చే రూ. 2 వేల పింఛన్‌ను గుంజుకోవడం దుర్మార్గమైన చర్య అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఒకవైపు లబ్ధిదారుల్లో కోత విధిస్తూ, మరో వైపు చేతికందిన పింఛన్‌ను ఇంటి పన్ను బకాయిలో జమ చేయడం శోచనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీ పరిధిలో 15 మంది వృద్ధులకు వెంటనే పింఛన్లు చెల్లించాలని, ఇంటిపన్ను, ఇతర కారణాలు చెప్పి పింఛన్లు ఆపకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.


2లో

## మేయర్, డిప్యూటీ మేయర్‌లపై అవిశ్వాస తీర్మానం

**పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం**

**నగరంలో పనులు ఆగిపోయాయన్న తలసాని**

**కమిషన్ ఇలంబర్తిని కలిసి వినతి పత్రం సమర్పణ**

వేగుచుక్క

# ఇంటికలను దెబ్బతీస్తున్న ప్రభుత్వాలు

**హైదరాబాద్:** ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఊరూవాడా ప్రచారం జోరుగా సాగుతోంది. ఏడాదైనా దీనికి సంబంధించి పక్కా కార్యాచరణ జరగేలదు. గ్రామాల్లోమాత్రం కాంగ్రెస్ నేతలు ఊదరగొడుతున్నారు. పేదలు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా ఎంతమందికి ఇందరమ్మ ఇళ్లు కట్టిస్తారు. మిగతా పేదవారి పరిస్తితి ఏంటన్నది పాలకులు ఆలోచించడం లేదు. ప్రజలపై రకరకాల పన్నులతో పీల్చి పిప్పి చేస్తున్నారు. ఒకప్పుడు మధ్యతరగతి వారు సునాయాసంగా ఓ ఫ్లాట్ కొనుక్కోగలిగేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది నుంచి 12 లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. తెలంగాణలో రుణం తీసుకుంటే..అదనంగా ప్రభుత్వానికి మరో 50వేలు అప్పనంగా చెల్లించాల్సి వస్తోంది. గత కెసిఆర్ ప్రభుత్వం పెట్టిన భిక్ష ఇది. ఇలాంటి అడ్డగోలు విధానాలను ప్రభుత్వాలు సమీక్షించాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందని అంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. రుణాలు పొందేవారిపై వడ్డీల భారం పెరుగుతోంది. జిఎస్టీ వల్ల మరింత భారం పడుతోంది. దీనికితోడు ఇల్లు కొనాలనుకుంటున్న వారిపై రాష్ట్రంలో కూడా పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పడుతున్నాయి. వీటికి తోడు స్టీలు, సిమెంట్, లేబర్ ఛార్జీలు, ఇతరత్రా మెటీరియల్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇవన్నీ సమీక్షించాలి. అప్పడే మధ్యతరగతి వారు సొంతంగా ఇల్లు కొనుక్కోగలరు.

## హైదరాబాద్ ఆధారిత కంపెనీలతో దావోస్‌లో ఒప్పందాలా.?

హైదరాబాద్:రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే మేఘా, స్కైరూట్ ఏరోస్పేస్, కంట్రోల్‌ఎస్ వంటి పలు కంపెనీలతో వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. అయితే ఈ పెట్టుబడుల ఒప్పందాలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రేవంత్ సర్కార్‌పై సెటైర్లు వేశారు. హైదరాబాద్ ఆధారిత కంపెనీలను దావోస్ తీసుకెళ్లి ఒప్పందాలు చేసుకోవటమేంటని అన్నారు. రేవంత్ సర్కార్ ఇన్నోవేటివ్ ఆలోచన, పాలన అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. 'వినూత్న ఆలోచన అంటే ఏమిటి ? హైదరాబాద్ ఆధారిత కంపెనీలను స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కి వేల మైళ్ల దూరం ప్రయాణించి పెట్టుబడులు ప్రకటించేలా చేయడం! నిజంగా సర్కస్‌లా ఉంది. హైదరాబాద్‌లో చాయ్ తాగుతూ పూర్తి చేయాల్సిన ఒప్పందాలను.. స్విట్జర్లాండ్‌లో హాట్ చాక్లెట్‌తో పూర్తి చేయాల్సి వచ్చింది.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# కాంగ్రెస్‌లో ముసలం

**హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్‌లో ముసలం మొదలైంది. పటాన్ చెరు కాంగ్రెస్ నేతలు రోడ్డున పడి కొట్టుకున్నారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఓ వర్గం రోడ్డు ఎక్కి సేవ్ కాంగ్రెస్ అంటూ నినాదాలు అందుకుంది. పాత కొత్త కాంగ్రెస్ నేతల మధ్య పొసగడం లేదని అధినాయక్వం కలుగుజేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన కామెంట్స్ కాంగ్రెస్ చిచ్చు పెట్టాయి. ఎప్పటి నుంచో కాంగ్రెస్‌లో ఉన్న నేతలకు వ్యతిరేకంగా విమర్సలు చేయడం ప్రస్తుతం వివాదానికి కారణమైంది. ఆయన కామెంట్స్‌కు వ్యతిరేకంగా ప్రత్యర్థులు ధర్నాలు చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి వచ్చి తమపై పెత్తనం చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారినప్పటి నుంచి పాత కాంగ్రెస్ నేతలపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. అనేక రకాలుగా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి అదే స్థాయిలో ఎమ్మెల్యే వర్గం నుంచి కూడా విమర్శలు వచ్చాయి. ఎమ్మెల్యేగా తన పనులకు అడ్డంకిగా మారుతున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే ఇరు వర్గాల మధ్య వివాదం మరింత ముదిరింది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్‌కి అసలు పడటం లేదు. బీఆర్‌ఎస్‌లో తిరుగాబుట జెండా ఎగరేసి కాంగ్రెస్‌కు అనుకూలంగా మారినప్పటి నుంచి మహిపాల్ రెడ్డి పెత్తనం ఎక్కువైపోయిందని శ్రీనివాస్ గౌడ్ వర్గీయులు దుమ్మెత్తి పోస్తున్నారు. వీళ్లకు తోడు నీలం మధు కూడా వంతపాడుతున్నారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు వేధించారని ఇప్పుడు అదే పంథా సాగిస్తున్నారని మండిపడుతున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా చెప్పుకొని మహిపాల్ రెడ్డి ఆఫీస్‌లో సీఎం ఫొటో లేదని ఇంకా కేసీఆర్ ఫొటో ఉందని ఆరోపించారు కాట శ్రీనివాస్ వర్గీయులు. ఆయన కార్యాలయంలోకి వెళ్లి కేసీఆర్ ఫొటో తీసేసి రేవంత్ ఫొటో పెట్టారు. ఈ టైంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. మరికొందరు ఫర్నీచర్‌ను కూడా రోడ్డుపైకి తీసుకొచ్చి ధ్వంసం చేశారు. పటాన్ చెరు కాంగ్రెస్‌లో జరుగుతున్న రగడపై అధినాయకత్వం జోక్యం చేసుకోవాలని శ్రీనివాస్, నీలం మధు వర్గీయులు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు ఎక్కిన ఈ ఇద్దరి నేతల అనుచరులు సేవ్ కాంగ్రెస్ – సేవ్ పటాన్ చెరు అంటూ నినాదాలు చేస్తున్నారు. ఈ కాంగ్రెస్ నేతల ధర్నాతో కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకొని అక్కడి వారందర్ని తరలించారు. ముందస్తుగా అక్కడ భారీగా సిబ్బందిని మోహరించారు.

# బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

**హైదరాబాద్:**తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల వేళ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ పార్టీ భారీ రైతు మహా ధర్నా నిర్వహించేందుకు సిద్ధం కాగా.. పోలీసులు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈనెల 21వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ రైతు మహా ధర్నాను నిర్వహించాలని.. ముందుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధం కాగా.. అందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ వర్గాలు తెలంగాణ హైకోర్టుకు ఎక్కారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఈనెల 28వ తేదీన రైతు మహా ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్‌కు అనుమతులు ఇచ్చింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ వర్గాలు సంతోషంలో ఉన్నాయి. ఈనెల 28వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు మహా ధర్నా నిర్వహించుకోవచ్చని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే ఈ రైతు మహా ధర్నాకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఇతర నాయకులు హాజరు కానున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మొదట.. ఈనెల 21వ తేదీన ఈ రైతు మహాధర్నా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినా.. అందుకు పోలీసులు అనుమతించలేదు. అయితే జిల్లాల్లో ప్రస్తుతం గ్రామ సభలు, సంక్రాంతి రద్దీ కారణంగా బందోబస్తు ఇవ్వలేమంటూ నల్గొండ జిల్లా పోలీసులు ఈ రైతు మహా ధర్నాకు అనుమతి నిరాకరించారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు.. ఈ రైతు మహా ధర్నా అనుమతి కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు అనుమతిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## మేయర్, డిప్యూటీ మేయర్‌లపై అవిశ్వాస తీర్మానం

**హైదరాబాద్:** మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాస తీర్మానంపై శనివారం పార్టీ మీటింగ్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిశారు.

కమిషనర్‌ను కలిసి హైదరాబాద్‌లోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై నేతలు వినతిపత్రం సమర్పించారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌తో గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భేటీ అయ్యారు. కేవలం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను మాత్రమే ఛాంబర్ లోపలకు కమిషనర్ అనుమతించారు. ఛాంబర్ బయటనే బీఆర్ఎస్ కార్పొరేటర్లు వెయిట్ చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... నగరంలో ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చామన్నారు. స్ట్రీట్ లైట్స్ ఎక్కడ వెలగట్లేదు, రోడ్లు సరిగ్గా లేవు అని చెప్పారు. ÷÷–ల ఓవర్లపై నిర్మాణాలు ఆగిపోయాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది ఏ పనులు చేయకపోయినా తాము సైలెంట్‌గా ఉన్నాం.. ఇకనుంచి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. లక్షల సంఖ్యలో రేషన్ కార్డుల అప్లికేషన్లు వచ్చాయి.. దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులకు సంబంధించిన ప్రోటోకాల్‌ను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యేలకు చెప్పకుండానే శంకుస్థాపనలు ఎలా చేస్తున్నారని నిలదీశారు. అధికారులు తమ ఫోన్లు ఎత్తడం లేదు.. తమ నెంబర్లు బ్లాక్ చేస్తున్నారని ఆరోపించారు. వైకుంఠ ధామాల నిర్మాణాలు మధ్యలో ఆగిపోయాయని చెప్పారు. ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా ఇన్నిరోజులు తాము ఎలాంటి ఆందోళన చేయలేదని అన్నారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో తమ పార్టీ సభ్యులే మెజార్టీ సంఖ్యలో ఉన్నారు.. అయినా తమ సభ్యుల ప్రశ్నలు ఎందుకు పట్టించుకోవడం లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

# అమృతతత్వాన్ని సంతరించుకున్న జీవనదులు

**ప్రయాగరాజ్:** దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రవహిస్తున్న ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించు కుంటాయి. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. ఈ నదుల్లో స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని పురణాలు చెబుతున్నాయి. మన పూర్వీకులు కూడా ఇదే చెప్పేవారు. అందుకే నదుల్లో ఆయా సమయాల్లో పుణ్యస్నానాలు చేస్తుంటారు. ఇప్పుడు కుంభమేళాలో కూడా నదీస్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతున్నారు. మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు అద్భుతంగా సాక్షాత్కరిస్తున్నాయి. రాత్రివేళల్లో మహాకుంభ మేళా దీపకాంతులతో అందంగా ముస్తాబైన నవ వధువులా కనిపిస్తోంది. మహా కుంభమేళా..ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వేదికగా జరుగుతోంది. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది తరలివస్తున్నారు. జనవరి 13 ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకూ దాదాపు నలభై అయిదు రోజులపాటు జరుగుతుంది. గంగమ్మతల్లిని మనసారా పూజించడం ఈ వేడుక అసలైన పరమార్థంగా పండితులు చెబుతుంటారు. క్షీరసాగర మథనం సమయంలో ఆ సాగరంలోంచి అమృతభాండం ఉద్భవించింది. ఆ పాత్రకోసం దేవతలు– రాక్షసులు పోరాటం సాగిస్తున్నప్పుడు అందులోంచి నాలుగు అమృతపు చుక్కలు భూలోకంలోని నాలుగు నదుల్లో పడ్డాయట. దాంతో ఆ నాలుగు నదులూ అత్యంత పవిత్రతను సంతరించుకున్నాయని పురాణాలు చెబుతున్నాయి. హరిద్వార్‌లోని గంగ,



ఉజ్జయినిలోని శిప్రా, నాసిక్‌లోని గోదావరి, ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో అమృత చుక్కలు పడ్డాయని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతారు. ఈ కారణంగా ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించుకున్నాయని చెబుతుంటారు. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. అందుకే అప్పుడు ఈ నదుల్లో స్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతుంటారు. ఆ ప్రత్యేక సమయాన్ని బృహస్పతీ సూర్యచంద్రుల కదలికల్ని బట్టి నిర్ణయిస్తారు. వీటి ఆధారంగానే కుంభమేళాను రెండు రకాలుగా జరుపుతారు. అవే అర్ధ కుంభమేళా, మహాకుంభమేళా. అర్ధ కుంభమేళాని ఆరేళ్లకోసారి చేస్తారు. మహా కుంభమేళా పన్నెండేళ్లకోసారి వస్తుంది. ఈ పన్నెండేళ్లకోసారి వచ్చే మహా కుంభమేళాను మాత్రం దేవతల గురువైన బృహస్పతి కదలికల్ని బట్టి నిర్ణయిస్తారు. బృహస్పతి తన రాశి చక్రాన్ని పూర్తి చేయడానికి 12 సంవత్సరాలు పడుతుంది. గనుక ఆ సమయాన్ని ఆధారంగా చేసుకునే తేదీలను ప్రకటిస్తారు. ఇప్పుడు జరుగుతోంది మహా కుంభమేళానే. మహా కుంభమేళాలో పాల్గొనేందుకు దేశం నుండి మాత్రమే కాకుండా విదేశాల నుండి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. ఈ క్రమంలోనే మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు ఇంటర్‌నెట్‌లో వైరల్ అవుతున్నాయి. రాత్రివేళ మహాకుంభం మేళా ఏర్పాట్లు చూసేందుకు తరలివస్తున్నారు. ÷ూత్రిపూట ఆకాశం నుండి తీసిన మహా కుంభమేళ ఫోటోలు నిజంగా హృదయాన్ని హత్తుకునేలా ఉన్నాయి. ఆ దృశ్యం ఎంత అందంగా, మనోహరంగా ఉందో మాటల్లో చెప్పలేం. కళ్లతో చూడాల్సిందే..మహాకుంభమేళా ఏర్పాట్లు పగటిపూట మాత్రమే కాదు.. రాత్రిపూట కూడా ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా మిగిలిపోతుందనే చెప్పాలి. 'హర్ హర్ గంగే' అనే నామం జపిస్తూ ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఇకపోతే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు ప్రముఖులు ప్రయాగ్‌రాజ్‌కు రానున్నారని, దీనితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కూడా ఇక్కడే జరగనుందని యూపీ సీఎం యోగి వివరాలు వెల్లడించారు. అలాగే, జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా ..ప్రముఖుల రాక పెరుగనుంది. ఈ మేరకు ఫిబ్రవరి 5న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహాకుంభమేళాని సందర్శించే అవకాశం ఉందని సమాచారం. జనవరి 27న జరిగే మహా కుంభమేళలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాగ్‌రాజ్‌ని సందర్శిస్తారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా నగరంలో నిర్వహించే పలు ప్రధాన కార్యక్రమాలకు హాజరు కానున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 1న జరిగే కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ కూడా పాల్గొంటారని భావిస్తున్నారు. జనవరి 27న హోంమంత్రి అమిత్ షా తన షెడ్యూల్ ప్రకారం మహాకుంభ్‌లో పాల్గొంటారు. ఆయన సంగమంలో పవిత్ర స్నానం చేయనున్నారు. గంగపూజ నిర్వహించి అధికారులతో సమావేశం కానున్నారని తెలిసింది. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా మహాకుంభమేళాకు జనం మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్ రాజ్ ప్రాంతంలో జనసమూహ నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరచడపై సీఎం అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఈ సమయంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు.

# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఉన్నతాధికారులు ఈ ఒప్పందం చేసుకున్నారు. టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం హైదరాబాద్ స్థాయిని మరింత పెంచుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం పట్ల టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ అధ్యక్షుడు సచిత్ అహుజా సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకుందని సచిత్ అన్నారు. అలాగే.. హైదరాబాద్‌లో 5000 కోట్ల పెట్టుబడులకు అమెరికా సంస్థ ఉర్సా క్లస్టర్స్ ముందుకొచ్చింది. ఉర్సా క్లస్టర్స్ రాష్ట్రంలో అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను ఉర్సా క్లస్టర్ స్థాపించనుంది. ఒప్పందంపై ఉర్సా క్లస్టర్ సీవోవో సతీష్ అబ్బూరి, సీఆర్వో ఎరిక్ వార్నర్ సంతకం చేశారు. అలాగే హైదరాబాద్‌లో మరో డేటా సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. బ్లాక్ స్టోన్ సంస్థ రూ.4,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదర్చుకుంది. హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్‌ను బ్లాక్ స్టోన్ ఏర్పాటు చేయనుంది. ఏఐ ఆధారిత సేవలను డాటా సెంటర్ అందించనుంది. కాగా.. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతంగా కొనసాగింది. అనేక ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చాయి. దాదాపు 10 ప్రముఖ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా.. 46 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక నేటితో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ముగియనుండటంతో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. దీంతో ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.




**తెలంగాణలో అమెజాన్ భారీ పెట్టబడి**

రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న దిగ్గజసంస్థ హైదరాబాద్: పెట్టుబడుల వేటలో దావోస్‌లో సిఎం రేవంత్ బృందం బిజీగా ఉంది. వరుస భేటీలతో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు సాగుతున్నాయి. తాజాగా తెలంగాణలో భారీ పెట్టుబడికి దిగ్గజ సంస్థ అమెజాన్ ముందు కొచ్చింది. దావోస్‌లో అమెజాన్ వెబ్‌సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకేల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం జరిగింది. ఈ పెట్టుబడితో రాష్ట్రంలో డేటా సెంటర్లను అమెజాన్ విస్తరించనుంది. వీటికి అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మరోవైపు ఇన్ఫోసిస్ సీఎఫ్‌వో సంగ్రాజ్‌తో తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అయ్యారు. పోచారంలో ఐటీ క్యాంపస్ విస్తరణకు ఇన్ఫోసిస్ అంగీకారం తెలిపింది. రూ.750కోట్లతో మొదటి దశ విస్తరణ చేపడతామని ఆ సంస్థ తెలిపింది. దీంతో కొత్తగా 17వేల ఉద్యోగాలు రానున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. దావోస్ వేదికగా తెలంగాణలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఎంవోయూ చేసుకుంది. ఈ సంస్థ హైదరాబాద్‌లో 300 మెగావాట్ల డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్ ప్రెసిడెంట్ అహుజాతో జరిగిన భేటీలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ ఎంవోయూ చేసుకున్నారు. హైదరాబాద్‌లో రూ.4,500 కోట్ల పెట్టుబడులకు బ్లాక్‌స్టోన్ ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ హైదరాబాద్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది.అమెరికా సంస్థ ఉర్స్ క్లస్టర్స్ తెలంగాణలో రూ.5 వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం చేసుకుంది. మంత్రి శ్రీధర్ బాబుతో ఉర్స్ క్లస్టర్స్ సీవోవో సతీశ్, సీఆర్వో ఎరిక్ వార్నర్ భేటీ అయ్యారు. ఈ సంస్థ హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మైత్రా ఎనర్జీ గ్రూప్ ఒప్పందం చేసుకుంది. దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో మైత్రా గ్రూప్ డైరెక్టర్ గిరీశ్ గెల్లి భేటీ అయ్యారు. రూ.7వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి మైత్రా గ్రూప్ ఎంవోయూ చేసుకుంది. హైదరాబాద్‌లో 6.9 గిగావాట్ల సోలార్స్ సెల్స్, మాడ్యూల్స్ యూనిట్ ఏర్పాటుకు సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. మరో 6.9 గి.వా. సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. మైత్రా ఎనర్జీ ప్రాజెక్టులతో సుమారు 2,500 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

# ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం ప్రయత్నం

**అమరావతి:** ఎన్టీఆర్‌కు భారతరత్ కోసం ఇప్పుడుమరోమారు టిడిపి గట్టిగా పట్టబట్టే అవకాశం ఉంది. ఎందరికో భారతరత్న వస్తున్నా..ఎన్టీఆర్‌కు దక్కడం లేదు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని టీడీపీ బలంగా కోరుతోంది. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దళిత్ ఐకన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీ రామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఎప్పటి నుంచో ఉంది. గతంలో చాలాసార్లు బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి ఈ డిమాండ్‌ను కేంద్రం ముందుంచారు. అలాగే సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలె, బీహార్ తొలి సీఎం శ్రీకృష్ణ సింగ్, బీపీ మండల్, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరులు కూడా భారతరత్న రేసులో ఉన్నారు. ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారత రత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే.. భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన

మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం. ఈ సారి మూడు లేదా నాలుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. రిపబ్లిక్ డేకి ముందు లేదా ఆ తర్వాత దీనికి సంబంధించి ప్రకటన వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికల ఉండటంతో.. ఆ తర్వాత భారతరత్న పురస్కారాలను ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

కాగా గత ఏడాది (2024) ఐదుగురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారత రత్న ప్రకటించారు. తొలిసారిగా ఒక సంవత్సరంలో ఎక్కువ మందికి భారతరత్న ప్రకటించడం విశేషం. గతంలో 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేయడమే ఇప్పటి వరకు గరిష్ఠంగా ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు భారత రత్న పురస్కారం జాబితాలో చోటు దక్కించుకున్న వారి సంఖ్య 53కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

వేగుచుక్క

# ఒకే రూట్లో ఛార్జీల్లో వ్యత్యాసం




న్యూఢిల్లీ: ఉబర్, ఓలా వంటి యాప్‌లు ఒకే దూరానికి ఆండ్రాయిడ్‌లో ఒక ఛార్జీని, ఆపిల్ ప్లాట్‌ఫామ్‌లో వేరే ఛార్జీని వసూలు చేస్తుండటంపై ఇటీవల పెద్ద ఎత్తున చర్చ నడిచిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం తాజాగా స్పందించింది. ఈమేరకు పూర్తి వివరణ ఇవ్వాలని కేంద్ర వినియోగదారుల మంత్రిత్వశాఖ ఉబర్, ఓలా సంస్థలకు నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ సీసీపీఎ విచారణ చేపట్టింది. ఈ క్రమంలో తాజాగా చర్యలకు ఉపక్రమించింది. ఛార్జీల వసూలు, అందుకు అనుసరిస్తున్న పద్ధతుల గురించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో కోరింది. వివక్షతకు సంబంధించి ఆందోళనల్ని పరిష్కరించాలని స్పష్టం చేసింది. ఆండ్రాయిడ్ ఫోన్ నుంచి క్యాబ్ బుక్ చేసిన వారితో పోలిస్తే ఐఫోన్ నుంచి బుక్ చేసిన వారికి ఎక్కువ ఛార్జీ పడుతుందా ? ఐఫోన్ వినియోగదారులను ధనికులుగా చూస్తూ కంపెనీలు కంపెనీలు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నాయా? చాలా కాలంగా వినియోగదారుల్లో ఈ అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఇటీవలే ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి ఈ ధరల్ని వేర్వేరు మొబైళ్లలో పోలుస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

అంతేకాదు ఇటీవల టైమ్స్ ఆఫ్ ఇండియా చేపట్టిన పరిశీలన లోనూ ఈ విషయం వెల్లడైంది. చెన్నై లోని మూడు రూట్లలో ఈ సంస్థ ప్రతినిధులు ఆండ్రాయిడ్, ఐఫోన్‌ల నుంచి ఒకే సమయంలో క్యాబ్‌లు బుక్ చేశారు. మూడు రూట్ల లోనూ ఆండ్రాయిడ్ నుంచి బుక్ చేసిన వారి కంటే ఐఫోన్ నుంచి బుక్ చేసిన వారికి ఎక్కువ ఛార్జీ పడింది.

# బకాయిల విడుదలకు సహకరించాలని షబ్బీర్ అలీకి వినతి.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, జనవరి 23**

ప్రభుత్వం నుండి రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలకు సహకరించాలని గురువారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల యాజమాన్యాలు కలిసి విన్నవించారు. షబ్బీర్ అలీ వెంటనే స్పందించి రాష్ట్ర ట్రెజరీ సెక్రెటరీ వినోద్ కు ఫోన్ చేసి సమస్యను తెలుసుకొని, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని కోరారని తెలిపారు. దీనితో షబ్బీర్ అలీకి తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురువేందర్ రెడ్డి, బాలాజి, దత్తు, సత్యం, విజయ్, రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలను విస్మరిస్తే చర్యలు.

**రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హెచ్చరిక.**

**ధర్మారం సాంఘిక సంక్షేమ కళాశాల సందర్శిణ.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 23:**



సాంఘిక సంక్షేమ ఇతర గురుకుల వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు సమకూర్చే భోజనం మెనూ ప్రకారము నాణ్యతను విస్మరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి యోగితారాణ హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా ధర్మారం గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి యోగితా రాణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల పాఠశాల ఆవరణలో మొత్తము తిరిగి పరిసరాలను పరిశుభ్రతను పరిశీలించారు. అలాగే విద్యార్థుల కు బోధన పద్ధతులు, తీరును సమీక్షించారు. పాఠశాల కళాశాలలో మూత్రశాలల, మరుగుదొడ్ల నిర్వహణ, వసతి గృహం నిర్వహణ, విద్యా బోధన ప్రమాణాల, భోజన మెనూ ప్రకారం నిర్వహణ, రిజిస్టర్ల నిర్వహణ, తరగతుల నిర్వహణ తదితర అంశాల పై పరిశీలన సమీక్ష నిర్వహించారు. తాగునీటి వసతి, ప్రత్యేక తరగతుల నిర్వహణ ఉదయం, రాత్రి వేళలో నిర్వహిస్తున్న విద్య బోధన ప్రత్యేక తరగతుల నిర్వహణ, వ్యాయామం నిర్వహించడం తదితర అదనపు కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. కళాశాలస్థాయిలో ప్రయోగశాలల నిర్వహణ, సీ. సి. కెమెరాలు పనితీరు ను స్వయంగా పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలాపూడి రవికుమార్, పాఠశాల స్థాయి జిల్లా విద్య అధికారి అశోక్, మండల ఎంఈఓ, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగ యోగితా రానా మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి చేశారు.

# కేంద్ర మంత్రినీ కలిసిన ఎంపీ అర్వింద్, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 23:**

ఢిల్లీలోని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ని వారి కార్యాలయంలో గురువారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా ఎన్నికైన పల్లె గంగారెడ్డి కి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దాల కల సాకారమైందనందున పసుపు రైతుల సంక్షేమానికి తోడ్పడాలని మంత్రి అన్నారు. అంతేగాకుండా పసుపు ఎగుమతులు, మార్కెటింగ్ తదితర అంశాలపై వారు చర్చించారు. బోర్డు విధి విధానాలు, డైరెక్టర్లు మరియు సభ్యుల ఎంపిక తదితర కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మంత్రి తెలియజేశారు.



ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డి తనను జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నియమించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో వారితోపాటు జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మోరెపల్లి సత్యనారాయణ కూడా పాల్గొన్నారు.

# ఫైనాన్స్ కంపెనీ వేధింపులతో యువకుడు ఆత్మహత్య.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, జనవరి 23:**

ఫైనాన్స్ కంపెనీ వేధింపులతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బీబీపేట మండలం తుజాల్?పూర్?లో చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ప్రవీణ్ గౌడ్ మూడేళ్ల క్రితం ఇంటి నిర్మాణం కోసం రూ. మూడు లక్షలను కామారెడ్డిలోని ఫైవ్ స్టార్ ప్రైవేట్ ఫైనాన్స్?లో రుణం తీసుకున్నాడు. మొదటినుంచి ఈఎంఐలు సక్రమంగా చెల్లిస్తున్నాడు. చివరి ఈఎంఐ రూ. 8వేలు చెల్లించడంలో జాప్యం కావడంతో ఫైనాన్స్ యాజమాన్యం సిబ్బంది ఐదు రోజులుగా



ప్రవీణ్?ను వేధింపులకు గురి చేశారు. అంతేకాకుండా అతని ఇంటికి వెళ్లి దుర్భాషలాడుతూ
సిబ్బంది వేధించారు. దీంతో మనోవేదనకు గురైన ప్రవీణ్?గౌడ్?

గ్రామ శివారులోని ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య అర్చన, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇంటి పెద్ద ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబం వీధిన పడింది. ప్రవీణ్ గౌడ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీబీపేట పోలీసులు తెలిపారు.

# మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25.. ధర, ఫీచర్లు ఇవే




దక్షిణ కొరియా స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం సామ్‌సంగ్.. తమ పాపులర్ బ్రాండ్ గెలాక్సీ సిరీస్‌లో ఎస్25 మోడళ్లను ఆవిష్కరించింది. దక్షిణ కొరియా స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం సామ్‌సంగ్.. తమ పాపులర్ బ్రాండ్ గెలాక్సీ సిరీస్‌లో ఎస్25 మోడళ్లను ఆవిష్కరించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో బుధవారం రాత్రి వీటిని మార్కెట్‌లోకి లాంఛ్ చేసింది. ఎస్25, ఎస్25 ప్లస్, ఎస్25 అల్ట్రా పేరిట ఈ ఫోన్లను పరిచయం చేసింది. ఆధునిక ఫీచర్లతో వచ్చిన ఈ కొత్త సిరీస్ ఫోన్ల ధర, ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఎస్25, ఎస్ 25ం ఫోన్ల ధర, ఇతర వివరాలు..

సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25, ఎస్ 25ం ఫోన్లు 12జీబీ ర్యామ్ం256జీబీ స్టోరేజ్, 12జీబీం512జీబీ వేరియెంట్లలో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఫోన్లు ఐస్‌బ్లూ, మింట్, సిల్వర్ షాడో కలర్స్‌లో లభించనున్నాయి. ఎస్ 25లో 6.2 అంగుళాల ఫుల్‌హెచ్‌డీ డైనమిక్ అమోలోడ్ డిస్‌ప్లే, 120 రిఫ్రెష్ రేట్, 2,600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉన్నాయి. ఇక ఎస్ 25ంలో 6.7 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. ఈ రెండు ఫోన్లు స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యూఐ 7పై పనిచేస్తాయి.

50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 12 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 10 ఎంపీ టెలిఫొటో కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది. ఇక ఎస్ 25 ఫోన్లో 25 వాట్స్‌కి సపోర్ట్ చేసే 4000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. అదేవిధంగా ఎస్ 25ంలో 45 వాట్స్‌కు సపోర్ట్ చేసే 4,900 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఈ రెండు ఫోన్లు వైర్‌లెస్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తాయి. ఏడేళ్ల వరకూ సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇచ్చారు. ధర విషయానికొస్తే.. భారత్‌లో ఎస్ 25 ఫోన్ల ప్రారంభ ధర రూ.80,999గా ఉంది. ఎస్ 25ం బేసిక్ మోడల్ ధర రూ.99,999 నుంచి ప్రారంభమవు తుంది. ఇక ఈ ఫోన్లు ఫిబ్రవరి 7 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు కంపెనీ ప్రకటించింది.

ఎస్ 25 అల్ట్రా ఫోన్ల ధర, ఇతర వివరాలు..

ఎస్ 25 అల్ట్రా మూడు వేరియంట్లలో లభించనుంది. 12జీబీ ర్యామ్ ం 256జీబీ స్టోరేజ్, 12జీబీ ర్యామ్ ం 51జీబీ స్టోరేజ్, 12 జీబీ ర్యామ్ ం 1టీబీ స్టోరేజ్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చారు. ఈ ఫోన్ల ధరలు రూ.1,29,999 నుంచి ప్రారంభమవుతాయి. టైటానియం బ్లాక్, గ్రే, సిల్వర్‌బ్లూ, వైట్ బ్లూ రంగుల్లో లభిస్తాయి. 6.9 ఇంచెస్ డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్‌ప్లే, 2,600 నిట్స్ బ్రైట్‌నెస్, 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేటు ఉంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, అండ్రాయిడ్ 15 ఓఎస్ ఆధారిత వన్ యూఐ 7తో ఇది పని చేస్తుంది. దీనికి కూడా 7 ఏళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇవ్వనున్నారు. ఇందులో 45 వాట్స్‌కి సపోర్ట్ చేసే 5000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఇందులో అధునాతనమైన కెమెరా ఫీచర్లు ఉన్నాయి. మొత్తం వెనక వైపు 4 కెమెరాలు ఇచ్చారు. 200 ఎమ్‌పీ ప్రైమరీ కెమెరా, 50 ఎమ్‌పీ అల్ట్రా వైడ్ కెమెరా, 50 ఎమ్‌పీ టెలీ ఫొటో కెమెరా, 10 ఎమ్‌పీ టెలిఫొటో కెమెరా అమర్చారు.

# బీఎస్ఎన్ఎల్ సరికొత్త కొత్త ప్లాన్..!

ప్రభుత్వరంగ టెలికం దిగ్గజం టెలికాం సర్వీస్ ప్రొవైడర్ పోటీ కంపెనీలకు షాక్ ఇస్తున్నది. కంపెనీ మరో సరికొత్త ప్రీపెయిడ్ రీచార్జ్ ప్లాన్ జాబితాలో లాంగ్ వాలిడిటీ ప్లాన్‌ను ప్రకటించింది.




తక్కువ ధరకు తీసుకువచ్చిన ఈ ప్లాన్ ఏడాది చెల్లుబాటవుతుం ది. ప్రభుత్వరంగ టెలికం దిగ్గజం టెలికాం సర్వీస్ ప్రొవైడర్ పోటీ కంపెనీలకు షాక్ ఇస్తున్నది. కంపెనీ మరో సరికొత్త ప్రీపెయిడ్ రీచార్జ్ ప్లాన్ జాబితాలో లాంగ్ వాలిడిటీ ప్లాన్‌ను ప్రకటించి ంది. తక్కువ ధరకు తీసుకువచ్చిన ఈ ప్లాన్ ఏడాది చెల్లుబాటవుతుంది. ఈ ప్లాన్‌తో తరుచుగా రీచార్జ్ చేసుకునే తిప్పలు తప్పనున్నాయి. ఇటీవల బీఎస్ఎన్ఎల్ 425 రోజుల రీచార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది. ఇప్పుడు యూజర్లకు అలాంటి కొత్త ప్లాన్‌నే తీసుకురాగా.. పోటీ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల్లో టెన్షన్‌ను పెంచుతున్నది. బీఎస్ఎన్ఎల్ కొత్తగా 365 రోజుల వాలిడిటీ ప్లాన్‌ను పరిచయం చేసింది. ఇందులో యూజర్లకు రూ.1999తో రీచార్జ్ చేసుకుంటే మొత్తం 600 జీబీ డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. అలాగే, అన్‌లిమిటెడ్ కాలింగ్ సౌకర్యం ఉంటుంది. యూజర్లు ఎక్కువగా ఎలాంటి పరిమితి లేకుండా డేటా, కాలింగ్‌ను ఆస్వాదించాల ని కోరుకుంటారు. ఈ క్రమంలో ఇది యూజర్లకు ఫీచర్ రిచ్ ప్యాకేజీని అందిస్తున్నది. స్మార్ట్‌ఫోన్స్ ఎక్కువగా వాడే వారికి ఇది అత్యుత్తమ ప్లాన్ అని బీఎస్ఎన్ ఎల్ పేర్కొంటుంది. ఒక్కసారి రీచార్జ్ చేస్తే 365 రోజులు చెల్లుబాటవుతుందని.. పదే పదే రీచార్జ్ చేయాల్సిన అవసరం ఉండదని చెబుతున్నది. ఈ ప్లాన్‌లో అపరిమిత లోకల్, ఎస్‌టీడీ, రోమింగ్ వాయిస్ కాల్ సౌకర్యం ఉంటుంది. ఇక రోజూ వంద ఎస్ఎంఎస్‌లు పంపేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్లాన్‌లో హైలెట్ 600 జీబీ డేటా. ప్రతి రోజు 1.5 జీబీ కంటే ఎక్కువగా డేటా అందుతుంది. అలాగే, కాలర్ టూన్స్ సహా వాస్ సేవలు సైతం పొందవచ్చు.

వేగుచుక్క

# 'బ్యాడ్ బాయ్ కార్తిక్' అంటూ వస్తున్న నాగశౌర్య



యువ హీరో నాగశౌర్య ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. గతంలో ఆయన నటించిన పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఎలాగైన హిట్ కొట్టాలానే కసితో ఉన్నాడు. ఈ క్రమంలోనే వరుస సినిమాలను ఒకే చేస్తున్నాడు. కొత్త దర్శకుడు రామ్ దేశిన డైరెక్షన్‌లో నాగశౌర్య ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీవైష్ణవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.

అయితే నేడు నాగశౌర్య బర్త్‌డే సందర్భంగా ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. ఈ చిత్రానికి 'బ్యాడ్ బాయ్ కార్తిక్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా విభిన్నమైన కథతో దీనిని తెరకెక్కిస్తున్నారు. శౌర్య యాంగ్రీ లుక్‌లో కనిపించారు. ఇప్పటికే అరవైశాతం చిత్రీకరణ పూర్తయిందని, హై ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇదని, నాగశౌర్య పాత్ర గతంలో చూడని విధంగా పవర్‌ఫుల్‌గా ఉంటుందని మేకర్స్ తెలిపారు.



# ఛత్రపతి శంభాజీగా విక్కీ కౌశల్..

మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా వస్తున్న చిత్రం ఛావా. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రెస్టీజీయస్ ప్రాజెక్ట్ ఛావా. నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుండగా.. రష్మిక మందన్నాకథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా వాలంటైన్స్ డే కానుకగా.. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఛత్రపతి శివాజీ మహరాజ్ మరణానంతరం మరాఠా సామ్రాజ్యానికి రాజుగా నియమితులవుతాడు శివాజీ కుమారుడు శంభాజీ మహరాజ్. అయితే శంభాజీని చంపి మరాఠాను దక్కించుకోవాలని చూస్తాడు మొగల్ చక్రవర్తి ఔరంగజేబు. ఈ క్రమంలోనే ఏం జరిగింది అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. చాలా రోజుల తర్వాత బాలీవుడ్ నుంచి హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి.

# రాంచరణ్ ఆర్‌సీ 16 టైటిల్ ఇదేనట..



టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ ప్రస్తుతం రెండు సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన డైరెక్షన్‌లో చేస్తున్న ఆర్‌సీ 16 . షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా మూడో షెడ్యూల్ జనవరి 27 నుంచి హైదరాబాద్‌లో మొదలు కానుందని వార్తలు కూడా వచ్చాయి. టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ ప్రస్తుతం రెండు సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన డైరెక్షన్‌లో చేస్తున్న ఆర్‌సీ 16 సినిమా కాగా.. మరొకటి సుకుమార్ డైరెక్షన్‌లో రాబోతున్న ఆర్‌సీ 17 ప్రాజెక్ట్. ప్రస్తుతానికి అభిమానులు, మూవీ లవర్స్ ఫోకస్ అంతా బుచ్చి బాబు డైరెక్షన్‌లో చేస్తున్న సినిమాపైనే ఉంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా మూడో షెడ్యూల్ జనవరి 27 నుంచి హైదరాబాద్‌లో మొదలు కానుందని వార్తలు కూడా వచ్చాయి. తాజాగా బుచ్చిబాబు టీం ఈ సినిమాకు అనే టైటిల్‌ను ఫిక్స్ చేసిందని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. త్వరలోనే అధికారికంగా టైటిల్ అనౌన్స్‌మెంట్ ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమాకు ఫిక్స్ చేసిన టైటిల్ ఆసక్తిని పెంచుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. జాన్వీకపూర్‌కు దేవర తర్వాత తెలుగులో ఇది రెండో సినిమా. ఆర్‌సీ 16 షూటింగ్‌ను జులైకల్లా పూర్తి చేసి.. దసరా లేదా డిసెంబర్ మొదటి వారంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి తంగలాన్ ఫేం ఏగన్ ఏకాంబరం కాస్ట్యూమ్ డిజైనర్ పనిచేస్తున్నాడు. ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్-మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఏఆర్ రెహమాన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తున్నాడు.

# ఆటో డ్రైవర్ భజన్ సింగ్‌ను కలిసిన సైఫ్ అలీ ఖాన్



ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై తన ఇంట్లో ఓ దుండగుడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు. ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై తన ఇంట్లో ఓ దుండగుడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు. దాడి జరిగిన సమయంలో ఆస్పత్రికి తీసుకెళ్లి తనను కాపాడిన భజన్ సింగ్ రానాను ఇంటికి పిలిపించుకుని కృతజ్ఞతలు తెలియజేశాడు సైఫ్ అలీఖాన్. భజన్ సింగ్‌తో సైఫ్ అలీఖాన్ దిగిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. దాడి జరిగిన సమయంలో సైఫ్ అలీ ఖాన్ కుర్తా మొత్తం రక్తంతో తడిసిపోయిందని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆటో డ్రైవర్ భజన్ సింగ్ ఇప్పటికే మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే.

పదునైన ఆయుధంతో.. సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నాయని.. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు వెల్లడించారు.

# నెక్ట్స్ ప్లాన్ ఏంటి.?



హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇప్పటివరకు ఏ కొత్త సినిమాను పట్టాలెక్కించలేదు. లైన్‌లో ఇప్పటికే మూడు ప్రాజెక్ట్‌లు ఉండగా.. ఇందులో ముందు ఏది సెట్స్ మీదకి వెళుతుందో తెలియని పరిస్థితి. గతేడాది సంక్రాంతికి హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ . తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టించడమే కాకుండా వరల్డ్‌వైడ్‌గా రూ.250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం హన్‌మాన్ సినిమాకు సీక్వెల్ వస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'జై హనుమాన్' అంటూ ఈ సినిమా రానుండగా.. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుని షూటింగ్‌కి రెడీగా ఉంది. అయితే హన్‌మాన్ తర్వాత ప్రశాంత్ నుంచి ఏ ఒక్క ప్రాజెక్ట్ కూడా సెట్స్ మీదకి వెళ్లలేదు.

హన్‌మాన్ అనంతరం బాలీవుడ్ నటుడు రణ్వీర్ సింగ్‌తో కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ స్టార్ట్ చేశాడు ప్రశాంత్. అయితే ఈ ప్రాజెక్ట్ అనుకొని కారణాల వలన క్యాన్సిల్ అయ్యింది. దీని తర్వాత కన్నడ నటుడు రిషబ్ శెట్టితో జై హన్‌మాన్, నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో డెబ్యూ సినిమాని ప్లాన్ చేశాడు. అయితే ఈ రెండు ప్రాజెక్టుల అనౌన్స్‌మెంట్ వచ్చి కనీసం నాలుగు నెలలకి పైగా అవుతున్న ఇప్పటివరకు అప్‌డేట్ లేదు. మరోవైపు హనుమాన్ తర్వాత జాంబీరెడ్డి సీక్వెల్ తీసే ఆలోచనలో ప్రశాంత్ ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌పై కూడా క్లారిటీ లేదు. గత ఏడాది నుంచి సెట్స్ మీదకి వెళ్లకుండా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ఏడాది అయిన తన ప్రాజెక్ట్‌లను ఫినిష్ చేస్తాడా అని ఆయన ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులు కోరుకుంటున్నారు.

# పరదా టీజర్ వచ్చేసింది



కోవిడ్ లాక్‌డౌన్ టైంలో సినిమా బండి అంటూ వచ్చి హిట్ అందుకున్నాడు దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై సూపర్ హిట్ అందుకుంది. గతేడాది టిల్లు స్క్వేర్‌తో బ్లాక్ బస్టర్ అందుకుంది అందాల భామ అనుపమ పరమేశ్వరన్.ఇప్పుడు ఆమె లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'పరదా'. ఈ సినిమాకు లాక్‌డౌన్‌లో సినిమా బండిఅంటూ వచ్చి హిట్ అందుకున్న ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. సంప్రదాయపు కట్టుబాట్లు మహిళలను ఎలా అణచివేస్తున్నాయి. ఎలా ఎదగకుండా అణగదొక్కుతున్నాయి.. వాటిని దాటి మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే కాన్సెప్ట్ తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటి దర్శన.. సంగీత ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ టీజర్‌ను మీరు చూసేయండి.

# ఆ కారణంతోనే చేయలేకపోయా



నేషనల్ అవార్డు విన్నర్ నిత్య మీనన్ తలైవి జయలలిత బయోపిక్‌లో నటిస్తున్నట్లు లాక్ డౌన్ ముందు ప్రకటించిన విషయం తెలిసిందే. 'ది ఐరెన్ లేడీ' పేరుతో ప్రియదర్శని అనే దర్శకురాలు ఈ సినిమాను తెరకెక్కించున్నట్లు మేకర్స్ తెలిపారు. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ ఆగిపోవడానికి గల కారణాన్ని తెలిపింది.

దిగ్గజ నటి, దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలితబయోపిక్‌లో నేషనల్ అవార్డు విన్నర్ నిత్య మీనన్ నటించబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'ది ఐరెన్ లేడీ'పేరుతో ప్రియదర్శని అనే దర్శకురాలు ఈ సినిమాను తెరకెక్కించున్నట్లు మేకర్స్ తెలిపారు. దీనికి సంబంధించి ఫస్ట్ లుక్‌ని కూడా విడుదల చేసింది చిత్రబృందం. అయితే అనుకొని కారణాల వలన ఈ ప్రాజెక్ట్ మధ్యలోనే ఆగిపోయింది. కాగా ఈ చిత్రం ఆగిపోవడానికి గల కారణాన్ని తాజాగా వెల్లడించింది నటి నిత్య.

తలైవి జయలలిత బయోపిక్ చేయాలని మేం ఎంతో ఆశపడ్డాం. దీనికి సంబంధించి నా ఫస్ట్ లుక్ కూడా చిత్రబృందం విడుదల చేసింది. అయితే మా సినిమా ప్రకటించిన వెంటనే 'తలైవి' అని సినిమా వచ్చింది. కంగనా రనౌత్ నటించిన ఈ చిత్రం నేరుగా థియేటర్లలోనే విడుదలయ్యింది. అయితే ఈ సినిమా వచ్చాక మేం కూడా అదే కథతో వస్తే రిపీటవుతుంది కదా అని సందేహించాం. కానీ మా నాన్న మాత్రం జయలలిత బయోపిక్‌లో కచ్చితంగా నటించమని అడిగారు. ఈ క్రమంలోనే ఏం చేయాలా అని ఆలోచిస్తుండగా.. రమ్య కృష్ణ క్వీన్ అంటూ జయలలిత బయోపిక్ వెబ్ సిరీస్ వచ్చింది. దీంతో ఒకే కథతో ఇప్పటికే రెండు సినిమాలు వచ్చాక.. మేం కూడా చేస్తే కచ్చింతంగా రిపీట్ అవుతుందని అనుకుని ఈ ప్రాజెక్ట్‌ని మధ్యలోనే ఆపేశాం అంటూ నిత్య మీనన్ వెల్లడించింది. గతేడాది తిరుచిత్రబలం సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న ఈ భామ.. ఆ తర్వాత వరుస ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెడుతుంది. ఇటీవల నిత్య కథానాయికగా నటించిన తమిళ చిత్రం 'కాదలిక్క నేరమిల్లై' సినిమా సంక్రాంతి కానుకగా విడుదలైంది. జయం రవి హీరోగా నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ మిక్స్‌డ్ టాక్‌తో రన్ అవుతుంది. ప్రస్తుతం ధనుష్ దర్శకత్వంలో వస్తున్న 'ఇడ్లీ కడై' అనే సినిమాలో నటిస్తుంది ఈ భామ.

# ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదు



ఐటీ అధికారులు మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్‌లో సోదాలు కొనసాగిస్తున్నారని తెలిసిందే. నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు, పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఇంట్లో కూడా తనిఖీలు చేపట్టారు.

ఐటీ అధికారులు మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్‌లో సోదాలు కొనసాగిస్తున్నారని తెలిసిందే. నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు, పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఇంట్లో కూడా తనిఖీలు చేపట్టారు. మరోవైపు దిల్ రాజు సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ.. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారని వార్తలు వచ్చాయని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐటీ దాడులపై దిల్ రాజు స్పందించారు. ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదన్నారు. ఇండస్ట్రీ మొత్తం ఐటీ దాడులు కొనసాగుతున్నాయని ఓ ప్రకటనలో తెలియజేశారు. ఐటీ అధికారులు మంగళవారం హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. సినిమాలకు పెట్టుబడులు.. వచ్చిన ఆదాయం ఇతర అంశాలపై దిల్ రాజును ప్రశ్నించగా%ా% తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు సమాచారం. ఇప్పటికే ఐటీ అధికారులు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ , మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు ఆయా సినిమాలకు పెట్టిన పెట్టుబడులు, ఆదాయాలపై ఆరాతీస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.

బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం.. సోదాల్లో భాగంగా ఇప్పటికే ఐటీ అధికారులు దిల్ రాజు భార్య తేజస్వినిని బ్యాంక్‌కు తీసుకెళ్లారు. ఈ విషయమై తేజస్విని మాట్లాడుతూ.. బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని చెప్పారు.